## మున్సిపాలిటీ కమిషనర్ సుడిగాలి పర్యటన



4


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

శుక్రవారం 14 మార్చి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# కేసీఆర్‌కు రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి..

- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర
- ఇదేనా రాహుల్ గాంధీ చెప్పే ప్రజాస్వామ్యం...
- కేసీఆర్ పై సీఎం రేవంత్ వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనం
- ప్రజా సమస్యలపై ప్రశ్నించడమే జగదీష్ రెడ్డి చేసిన నేరమా..?
- నిండు అసెంబ్లీలో ప్రజాస్వామ్యం గొంతు కోశారని మండిపడ్డ వద్దిరాజు రవిచంద్ర
- తెలంగాణ అసెంబ్లీ చరిత్రలో చీకటి రోజుగా నిలుస్తుందని విమర్శ

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణ జాతిపిత, రాష్ట్ర సాధకులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, అభివృద్ధి ప్రధాత కల్వకుంట్ల చంద్రశేఖర రావును ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యల్ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ప్రజల 70 ఏండ్ల కలను సాకారం చేస్తూ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేసి బంగారుమయంగా తీర్చిదిద్దిన మహానేత కేసీఆర్ ని రేవంత్ దూషించడం ఏమాత్రం క్షమించరానిదన్నారు. అలవికాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందడంతో ప్రజలు ఛీత్కరిస్తున్నారని తెలుసుకుని అర్థంపర్థం లేకుండా నోటికొచ్చినట్టు మాట్లాడుతూ "డైవర్షన్ పాలిటిక్స్"చేస్తున్నారని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అహంకారపూరితమైనవి, బాధ్యత గల ముఖ్యమంత్రి పదవిలో మిగతా 2లో..



## హోలీ సందర్భంగా సిటి పోలీస్ యాక్ట్ ఆంక్షలు

- పోలీస్ కమిషనర్

2



## స్మార్ట్ కిడ్జ్‌లో హోళీ సంబురాల కోలాహాలం



3

## కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

- మార్చి 26న ఢిల్లీలో ధూంధాం
- విలేకరుల సమావేశంలో డాక్టర్ జేరిపోతుల పరశురామ్




4

## ఘనంగా కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు

2



## హోలీ సందర్భంగా సిటీ పోలీస్ యాక్ట్ ఆంక్షలు: పోలీస్ కమిషనర్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



హోలీ సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ ఆంక్షలు అమలులో వుంటాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. హోలీ పండుగ వేడులను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని.. రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన, వాహనాలపై గుంపులు.. గుంపులుగా తిరుగుతూ..పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం, వాహనలపై వెళ్లేవారిపైనా వారి అనుమతి లేకుండా బలవంతంగా రంగులు వల్లిన, గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలలో భాగంగా మార్చి 14 న ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అంక్షాలు అమలులో వుంటాయని తెలిపారు. అదేవిధంగా హోలీ రోజున ప్రధాన కూడళ్ళతో పాటు సాగర్ కెనాల్ , మున్నేరు , రిజర్వాయర్ల వద్ద పోలీస్ బందోబస్తు, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు.

**మద్యం దుకాణాలు, బార్లు బంద్**

హోలీ పండుగ సందర్భంగా ఈనెల 14 న (శుక్రవారం) మద్యం విక్రయాలపై నిషేధం విధిస్తూ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలు జారీ చేశారు. కమిషనరేట్ పరిధిలోని కల్లు దుకాణాలు, వైన్ షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లలో శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు మద్యం అమ్మకాలు నిలిపివేయాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పదవ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు వితరణ






**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి**

అంబేద్కర్ సేవ సమితి ఆధ్వర్యంలో పమ్మి ,గందసిరి , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష పాడ్స్, పెన్నులు వితరణ చేశారు.... ఈ సందర్భంగా అంబేద్కర్ సేవా సమితి బాధ్యులు గుండ్ల రాంబాబు , గుడిది పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు...మంచి మార్కు సాధించి తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు అన్నారు... ఉత్తమ మార్కు సాధించిన విద్యార్థులకు అంబేద్కర్ సేవా సమితి అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పమ్మి పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి ప్రసాదు , గందసిరి ప్రధానోపాధ్యాయులు పద్మావతి గారు పాఠశాల ఉపాధ్యాయులు ఇందిరా సుందరి, భాస్కరరావు, శ్రీను, నాగమణి, నరసయ్య , అదం, పమ్మి ఉపాధ్యాయుల మీరావాలి,బ్రమ్మం, నిర్మల, నరేష్,ఉపేందర్,పమ్మి పూర్వ విద్యార్థులు శేఖర్, నరేష్ పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి..

(మొదటిపేజీ తరువాయి..)

ఉండి సంస్కారహీనంగా వ్యవహరిస్తున్నాడని, వెంటనే ఆయన కేసీఆర్ ని క్షమాపణలు కోరాలన్నారు.

**తెలంగాణ అసెంబ్లీ చరిత్రలో చీకటి రోజు**

నిండు అసెంబ్లీలో అధికార పార్టీ కాంగ్రెస్ పట్టపగలు ప్రజాస్వామ్యం గొంతు నొక్కిందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర విమర్శించారు. ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపడం, ప్రజలెదుర్కొంటున్న తక్షణ సమస్యల ను అసెంబ్లీలో ప్రస్తావిస్తే సస్పెండ్ చేయడం శోచనీయమని అన్నారు. జగదీశ్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతే సభ నుంచి సస్పెండ్ చేయడం తీవ్ర విచారకరమన్నారు. శాసనసభాపతిగా ప్రసాద్ కుమార్ పేరును ప్రతిపాదించినప్పుడు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించడాన్ని ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. సభ్యుడి వివరణ కూడా అడగకుండా సస్పెండ్ చేయడం దుర్మార్గమని అన్నారు. ఒక పథకం ప్రకారం ముందే అనుకుని ప్రధాన ప్రతిపక్ష సభ్యుడు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేశారని వద్దిరాజు రవిచంద్ర ఆరోపించారు. ప్రజలపక్షాన రాజీలేని పోరాటాలు చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సభకు దూరం చేయాలని అధికార పక్షం కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. రాహుల్ గాంధీ చెప్పే ప్రజాస్వామ్య పరిరక్షణ అంటే ఇదేనా? ఇదేనా ఇందిరమ్మ రాజ్యం? ఇదేనా ప్రజాపాలన?ప్రశ్నించే వారిని పగబట్టే విధంగా కాంగ్రెస్స్ వహరిస్తున్నది, ఎమర్జెన్సీ రోజులను ఆ పార్టీ మళ్లీ గుర్తు చేస్తున్నదని ధ్వజమెత్తారు. జగదీష్ రెడ్డిపై సస్పెన్షన్ ను వెంటనే ఎత్తేసి ప్రజాస్వామ్యం విలువలను పరిరక్షించాల్సిందిగా శాసనసభాపతి ప్రసాద్ కుమార్ ను కోరుతున్నానని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ స్పష్టం చేశారు.

# పనైనా చూపండి-తిండైనా పెట్టండి..

**సిపిఐ(ఎం)**

**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**




వైర మున్సిపాలిటీకి ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించి వైరా నియోజకవర్గ కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని, స్థానిక సంస్థలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో సిపిఐ (ఎం) వైరా డివిజన్ కమిటీ సమావేశం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా పనితీరు మారలేదని విమర్శించారు. వైరా నియోజకవర్గం కేంద్రం అభివృద్ధికి సరిపడ నిధులు లేక ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా సమస్యలు వెంటాడుతున్నాయని అన్నారు. ప్రజా సమస్యలు పట్టించుకోని ప్రభుత్వాలను ఎలా మార్చాలో ప్రజలకు తెలుసన్నారు. రాబోయే కాలం మొత్తం ప్రజా పోరాటాల కాలం అని, దీనికి ప్రతి కార్యకర్త సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పని లేక పేదల రోజువారి జీవనం కూడా భారమవుతోందని, వలస కూలీలుగా ప్రతిరోజు100 కిలోమీటర్లు ఆటోలపై వెళ్లి జీవనం గడుపుతున్నారని, స్థానిక ప్రజాప్రతినిధులు ఆలోచించి ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో పట్టణ ప్రజలకు ఉపాధి హామీని ఏర్పాటు చేయాలని కోరారు. లేనిపక్షంలో "పనైనా చూపండి తిండైనా పెట్టండి" అనే నినాదంతో ప్రజా పోరాటాలు తప్పవు అన్నారు. ఈ సమావేశంలో పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భుక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు దిగ్గి కృష్ణ, కొండెబోయిన నాగేశ్వరావు, సుంకర సుధాకర్, డివిజన్ కమిటీ సభ్యులు మచ్చా మణి, చింతనిప్పు చలపతిరావు, చెరుకుమల్లి కుటుంబరావు, దొంతెబోయిన నాగేశ్వరావు, కుందనపల్లి నరేంద్ర, బాణాల శ్రీనివాసరావు, తోట నాగేశ్వరావు, తూము సుధాకర్, మాగంటి తిరుమలరావు, దొడ్డపనేని కృష్ణార్జునరావు, వేల్పుల రాములు, వజ్జ రామారావు, బోయినపల్లి శ్రీనివాసరావు, బాదావత్ శ్రీనివాసరావు, బి.బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు



**వరంగల్ బ్యూరో, కెరటం న్యూస్**



తెలంగాణ రాష్ట్ర శాసన మండల సభ్యురాలు కల్వకుంట్ల కవిత పుట్టినరోజు సందర్భంగా పోచం మైదాన్ జంక్షన్‌లో వద్దిరాజు రవిచంద్ర యువసేన, జాగృతి సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, కవిత చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి సుమారు 300 మందికి ఆలు బిర్యాని పంపిణీ చేయడం జరిగింది, ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్ మసూద్ గారిచే కేక్ కట్ చేపించి వృద్దులు వికలాంగులు బాటసారులకి, ఆటో డ్రైవర్లకు, మున్సిపల్ వర్కర్లకి ఆలు బిర్యాని, కేక్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర నాయకులు రాణి,సందీప్, నాగపూరి రమేష్, బబ్లు, సిరిమల్ల కిరణ్, సామల అజయ్ కుమార్, పసునూటి సుమన్ కుమార్, శ్రీనివాస్, రాజు మాజ్, రబ్బానీ, సుకేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో హోళీ సంబురాల కోలాహలం






ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో గురువారం హెూలీ సంబరాలతో పాఠశాల విద్యార్థులు సందడి చేశారు. ఒకరికొకరు సహజసిద్ధమైన రంగులు పూసుకుంటూ ఎంజాయ్ చేశారు. పాఠశాల మైదానంలో గన్నుల్లో రంగులు నింపి తమ స్నేహితులకు రంగులు పూస్తూ సరదా సరదాగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ వసంతకాలంలో ప్రకృతి రమణీయతను సూచిస్తూ అనాదికాలం నుంచి హెూలీ సంబరాలను జరుపుకుంటున్నామని తెలిపారు. పురాణాల కాలంలో బృందావనంలో శ్రీకృష్ణుడు గోపికలతో కలిసి రంగుల వసంతంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. వాతావరణ మార్పులతో చలికాలం నుంచి వేసవి కాలానికి ప్రవేశిస్తున్న తరుణంలో సహజ సిద్ధమైన రంగులను పూసుకోవడం ద్వారా శరీరం కొత్త వాతావరణానికి అలవాటు పడే విధంగా పూర్వకాలం నుంచి హెూలీ సంబరాలు జరుపుకోవడం సాంప్రదాయంగా వస్తున్నదని వివరించారు. తమ పాఠశాలలో హెూలీ పర్వదిన ప్రాముఖ్యతను తెలియజేసేందుకు ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. మనదేశ విభిన్న సంస్కృతి సాంప్రదాయాలకు హెూలీ వేడుకలు ప్రతీకలు గా నిలుస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 16న కన్నెగంటి 'భుజం మీద భూమి' పుస్తకావిష్కరణ

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్






ప్రముఖ కవి, వాగ్గేయ కారుడు, పాఠ్య పుస్తక రచయిత, ప్రధానోపాధ్యాయులు కన్నెగంటి వెంకటయ్య కలం నుండి జాలువారిన 'భుజం మీద భూమి' కవితా సంపుటిని ఈ నెల 16న ఆవిష్కరించనున్నట్లు జాషువా సాహిత్య వేదిక అధ్యక్ష కార్యదర్శులు ముప్పా శ్రీనివాసరావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలోని న్యూవిజన్ కాలేజీలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు జరుగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ విపుర్శకులు జి.లక్ష్మీనర్సయ్య, జిహెచ్ఎంఏ జిల్లా అధ్యక్షులు ఆర్.వీరాస్వామి, జిల్లా విద్యాశాఖాధికారి ఇ.సోమశేఖరశర్మ హాజరై ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ పుస్తకాన్ని ప్రముఖ విమర్శకులు సైదులు ఐనాల సమీక్షించనున్నట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమానికి రచయిత్రి వురిమళ్ల సునంద, కవులు రౌతు రవి, వ్నేడగాని శేషగిరి, గద్దపాటి శ్రీనివాస్, పోతగాని సత్యనారాయణ, యనగందుల దేవయ్య, నామా పురుషోత్తం, అమృతవర్షిణి జయరాజు, టిడబ్ల్యూఆర్ఎస్ లెక్చరర్ ఎస్.రవికుమార్, సిపిఎం నాయకులు సిహెచ్ చలపతిరావు, టిజిఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, కన్నెగంటి అరుణకుమారి, ఎంఇఎఫ్ సీనియర్ నాయకులు గుండెపాక నర్సయ్య, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు వై.వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్, కోంద్రు బ్రహ్మం తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లాలోని కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు, సాహిత్యాభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్సీ కవితకు శుభాకాంక్షలు



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవితను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ రవిచంద్ర ఎమ్మెల్సీ కవిత జన్మదినం సందర్భంగా గురువారం బంజారాహిల్స్ లోని ఆమె నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.

## హోలీ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్



హెూలీ పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఒకటిగా కలసి జరుపుకునే హెూలీ పండుగలో ఆనందం, ఉత్సాహం వెల్లివిరుస్తుందని నామ పేర్కొన్నారు. ఐక్యత, సామరస్యం, పరస్పర అభిమానానికి హెూలీ ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ పండుగ సందర్భంగా పర్యావరణానికి హానికరమైన కెమికల్ రంగులను ఉపయోగించకుండా సహజమైన రంగులతో హెూలీ జరుపుకోవాలని సూచించారు. ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలని, ఆకాంక్షిస్తూ మరోసారి హెూలీ పండుగ శుభాకాంక్షలు నామ తెలిపారు.

## మార్క్ఫెడ్ ద్వారా మక్కలు కొనుగోలు చేయాలి: దొండపాటి



వైరా టౌన్, కెరటం న్యూస్

ప్రభుత్వం మార్కెట్ ద్వారా మొక్కజొన్న పంటను మద్దతు ధరకు కొనుగోలు చేసి మొక్కజొన్న రైతులు ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ ప్రభుత్వాన్ని కోరారు గురువారం వైరా మండల తాటిపూడి గ్రామంలోజరిగిన రైతు సంఘ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు మొక్కజొన్న పంట సాగు చేసిన రైతులు పరిస్థితులు అవగాహన చేసుకుని మొక్కజొన్న పంటల రైతులు దళారీల చేతిలో మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేయాలని వారు ప్రభుత్వ పాలకులకు విజ్ఞప్తి చేశారు ఈనెల 20వ తారీకు వైరా పట్టణంలో కమ్మవారి కళ్యాణ మండపంలో జరిగే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా మహాసభలో రైతుల పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు దొబ్బల కృష్ణ కొండా రామకృష్ణ జిల్లా నాయకులు బండారుపల్లి ముత్తయ్య రవి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు పుష్పగుచ్ఛమిచ్చిన సీఈఓ





హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను నల్లమల సీనర్జీ డిజిటల్ సీఈఓ శ్రీరామ్ గురువారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి కొద్దిసేపు ఇష్టాగోష్టి జరిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట సత్యశ్రీ,ఖమ్మంకు చెందిన నాగసాయి ఇండియన్ గ్యాస్ డీలర్స్ మహంకాళి రాజశేఖర్, మహంకాళి నగేష్ తదితరులు ఉన్నారు.

## అరవింద భాయి మృతికి ఎంపీ వద్దిరాజు నివాళులు





హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ శేరిలింగంపల్లి మండల నాయకుడు,ఖాజాగూడ మాజీ కార్పోరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా మాతృమూర్తి స్వర్గీయ అరవింద భాయి చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు. ఆమె ఈనెల 5వతేదీన మృతి చెందగా, గురువారం శంషాబాద్ జైత్రి గ్రాండ్ కన్వెన్షన్ హాలులో దశదిన కర్మకాండ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు రౌతు కనకయ్య, చెరుకూరి శేషగిరిరావు,తూడి ప్రవీణ్ తదితరులతో కలిసి స్వర్గీయ అరవింద భాయి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. వారు అరవింద భాయి కుమార్తె మంజుల, కుమారులు రాజు, సాయిబాబాలను పరామర్శించి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## ధనియాకుల హనుమంతరావుకు పితృవియోగం



**కామేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కొండాయి గూడెం పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు తండ్రిగారైన ధనియాకుల వీరయ్య గారు బుధవారం సాయంత్రం ఆకస్మికంగా గుండెపోటుతో మరణించారు. తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, టిపిసిసి నెంబర్ పుచ్చకాయల వీరభద్రం గురువారం భౌతికకాయానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి తదనంతరం జరిగిన అంత్యక్రియలలో మల్లి బాబు యాదవ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. కన్న తండ్రి లేని లోటు తీర్చలేనిదని, వీరయ్య గారు చాలా సౌమ్యు లని, గ్రామంలో ఇప్పటివరకు ఎవరితో తగవు అనే విషయం తెలియదని అలాంటి వ్యక్తి లేని కుటుంబం చాలా దురదృష్టకరమని, ఆ బాధను ఎవరు పూడ్చలేదని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కొండబాల కోటేశ్వరరావు,దూళిపాల నాగేశ్వరావు, మండల మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి దమ్మాలపాటి సత్యం, భూక్య నాగేంద్రబాబు షేక్ ఫతేమహమ్మద్, మద్దినేని రమేష్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు బానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, దొడ్ల మల్లేశం, పాటిబండ్ల ప్రసాద్ చల్ల మల్లయ్య బండి లక్ష్మీనర్సు అంతోటి అచ్చయ్య, తోటకూరి శివయ్య, వడియాల కృష్ణారెడ్డి, మూడు కృష్ణప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సిబ్బందికి సత్కారం





**ఇల్లందు, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు అధ్యక్షతన మార్కెట్ కమిటీ పాలక వర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవంబర్ 2024 నుంచి ఫిబ్రవరి 2025 వరకు ఆదాయ వ్యయాలు ఆమోదించుట జరిగింది. 2025-26 బడ్జెట్ అంచనాలు ఆమోదించుంట జరిగింది. మార్చి 8న ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఇల్లందు మార్కెట్ కమిటీ నందు ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది కలిసి జారే సమ్మక్క, సభ్యులు, సుచిత్ర, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి, సెక్యూరిటీ గార్డు లు కె. లక్ష్మీ, సీహెచ్ విజయను శాలువాలతో సత్కరించడం జరిగింది.

# మున్సిపాలిటీ కమిషనర్ సుడిగాలి పర్యటన







**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

స్థానిక 57వ డివిజన్లో ఖమ్మం మున్సిపల్ కమిషనర్ శుక్రవారం 57వ డివిజన్ నందు సుడిగాలి పర్యటన చేసినారు ఈ పర్యటనలో భాగంగా కమిషనర్ గారు మరియు 57వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ ముస్తఫా రఫీదా బేగం మరియు 57వ డివిజన్ ప్రజలు కలిసి డివిజన్లో ఉన్న పలు సమస్యల మీద కమిషనర్ కు వివరించారు ఈ సందర్భంగా వారు స్థానిక 57 వ డివిజన్ లో ప్రైమరీ స్కూల్ మరియు హై స్కూల్ మరియు అంగన్వాడీ స్కూల్ మరియు స్కూల్ కి సంబడిందించిన డైనింగ్ టేబుల్ చైర్స్ మరియు డిజిటల్ బోర్డు డివిజన్ కుసంబందించి న డ్రైనేజి లు సీసీ రోడ్స్ పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ వాటిపై స్పందించి వెంటెనె అమలు చేస్తాం అని మునిసిపల్ కమీషనర్ తెలిపినారు ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎండీ ముస్తఫా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవుళ్ళ ప్రసాద్ డివిజన్ సెక్రటరీ బట్టు స్టాలిన్ వైస్ ప్రెసిడెంట్ దేవి సింగ్ మరియు రాజా పరుశరామ్ మలేష్ మస్తాన్ మోహన్ రవీందర్ భద్రం మౌలాలి యాకుబ్ వజీర్ అలియా కనకరాజు, డివిజన్ ప్రజల నాయకులు పాల్గున్నారు.

# త్రివేణి పాఠశాలలో హోలీ రంగేళి




**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఈరోజు ముందస్తుగానే హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ హోలీ పండుగ సందర్భంగా వాడే రంగులు రసాయన రహితంగా పర్యావరణహితంగా శరీరానికి హాని కలిగించనివిగా ఉండాలని అన్నారు రసాయనాలు కలిపిన రంగులు వాడడం వల్ల చర్మ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని కాబట్టి తల్లిదండ్రులు పిల్లలు వాటిపై అప్రమత్తత




కలిగి ఉండాలని ఆనందంగాపర్యావరణహితంగా హోలీని జరుపుకోవాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ హోలీ పండుగ వివిధ రంగుల మిశ్రమమని మనిషి జీవితంలో ఉండే అనేక రకాల అంశాలకు ఈ రంగులు ప్రత్యేకంగా నిలుస్తాయని అన్ని రంగులు కలిసిన ఇంద్రధనస్సు ఎంత అందంగా ఉంటుందో మానవ జీవితం కూడా అంత అందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

- మార్చి 26న ఢిల్లీలో ధూంధాం
- విలేకరుల సమావేశంలో డాక్టర్ జేరిపోతుల పరశురామ్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రిజర్వు బ్యాంక్ అఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత డా బి ఆర్ అంబేద్కర్ ఫొటోను కరెన్సీ నోట్ల పై ముద్రించాలని డిమాండ్ చేస్తూ మార్చి 26న ఢిల్లీలో వందలాది కళాకారులతో జరగనున్న " ధూం దాం " కార్యక్రమానికి పెద్ద ఎత్తున కవులు కళాకారులు ప్రజలు తరలి రావాలని కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా జేరిపోతుల పరశురామ్ పిలుపు నిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరుశురాం మాట్లాడుతూ... న్యాయమైన డిమాడ్ లక్ష్యాసదానకు సంపూర్ణ మద్దతూగా ఎంపీలు,రాజ్యసభ సభ్యులు రాజకీయ




పార్టీల అధ్యక్షులు ప్రజలు ప్రజాస్వమిక వాదులు రాబోతున్నారని తెలిపారు. 1921 లో ఇంపీరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు “రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం” అనే పుస్తకాన్ని వ్రాసి హిల్టాన్ యాంగ్ కమిషన్, రాయల్ కమిషన్, బ్రిటిష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల 1927 ఏర్పడిన సైమన్ కమిషన్ ఇది వాస్తవాన్ని గ్రహించి 1935 ఏప్రిల్ 1న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పడింది అంటే అది అంబేద్కర్ కృషి వల్ల నాడు అంబేద్కర్ లేకుంటే నేడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదని, ఆ మహనీయుని ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించడం లేదు అంటే ఆయన విస్మరించడమే చరిత్రను వక్రీకరించడమే అవుతుందని, అంబేద్కర్ త్యాగాలను వారి చరిత్రను కనుమరుగు చేస్తున్నారాని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేస్తున్న పాలకులు అంబేద్కర్ పట్ల భారత రాజ్యాంగం పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని మార్చి 10 నుండి జరుగే పార్లమెంటు సమావేశాల్లో రాజ్యసభ పార్లమెంట్ సభ్యులు పార్లమెంట్లో మాట్లాడి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి సాంస్కృతిక విభాగం జాతీయ కన్వీనర్ గట్టగల్ల సంజీవ ప్రజాసంఘాల రాష్ట్ర కో ఆర్డినేటర్ పాలకుర్తి కృష్ణ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భద్రునాయక్, కంబంపాటి రాజారత్నం నరపోగు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హ్యాపీ బర్త్ డే మేడం

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర సాధకుడు.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి తనయ... తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ చంద్రావతి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమ, పోరాటంలో తండ్రి వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న మరో ఝాన్సీ లక్ష్మీబాయి అని కీర్తించారు. తెలంగాణ స%శీ%స్కృతి సాంప్రదాయాలకు చెందిన బతుకమ్మ పండుగను ఖండాంతరాలలో వ్యాపింపచేసి తెలంగాణ ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పిన ఏకైక తెలంగాణ మహిళ కల్వకుంట్ల కవిత గారేనని చంద్రావతి అన్నారు. కల్వకుంట్ల కవిత మరెన్నో జన్మదినోత్సవాలు జరుపుకొని ఉన్నత పదవులను అధిరోహించి తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీకకు ఆమె నిలువుటద్దంగా వెలసిల్లాలని ఆకాంక్షించారు.

